నిబంధనలకు విరుద్ధంగా మహిళా సమాఖ్య

ప్రజాశక్తి-రామచంద్రపురం

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న రామచంద్రపురం మండల సమాఖ్య విషయమై సోమవారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు ఎంపిపి అంబటి భవానీతో పాటు పలువురు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. మండల సమాఖ్య బైలా ప్రకారం ఎన్నిక జరిగినప్పుడు కచ్చితంగా 1/3 వంతు మార్పు ఉండాలని, రామచంద్రాపురం మండల సమాఖ్యలో అధ్యక్షులుగా పని చేస్తున్న వాసంశెట్టి లావణ్య మూడు పర్యాయాలుగో కొనసాగుతుందని తెలిపారు. ఆమె మారకుండా ఇతర సభ్యులను మారుస్తోందని, జిల్లా సమాఖ్య ఆదేశాల మేరకు మండల సమాఖ్య, గ్రామ సమాఖయ ఎన్నికలు జరిపినట్టు చూపిస్తున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. మూడోసారి జిల్లా సమాఖ్య నుంచి ఎటువంటి ఆదేశాలు లేకుండా కొనసాగున్నట్టు తెలిపారు. నిధుల దుర్వినియోగం, అవినీతి ఆరోపణలు ఉన్నాయని, దీపిఐ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

రామచంద్రపురంలో సీట్ల పంచాయితీ

టిడిపి టికెట్ రేసులో వాసంశెట్టి సుభాష్..

ప్రజాశక్తి-రామచంద్రపురం

తెలుగుదేశం పార్టీలో సీట్ల పంచాయతీ ఇంకా ఒక కొలిక్కి రాకపోవడంతో సీటు కోసం ఆశించే అభ్యర్థులు తమ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. తాజాగా టిడిపి టికెట్ రేసులో అమలాపురానికి చెందిన వాసంశెట్టి సుభాష్ నియోజకవర్గంలో హల్‌చల్ చేస్తున్నారు. ఆయన మొన్నటి వరకు వైసిపిలో ఉంటూ పలువురు నాయకులతో టచ్‌లో ఉండి రామచంద్రపురం టికెట్ ఆశించినప్పటికీ కుదరదని లేలడంతో అనంతరం తెలుగుదేశం పార్టీ నుండైనా సీటు సంపాదించాలనే ఉద్దేశంతో చంద్రబాబు సమక్షంలో తన అనుచరగణంతో సహా చేరారు. పనిలో పనిగా ఇటీవల ఆయన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను కలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ తనకు టికెట్ కేటాయిస్తే ఖర్చుకు వెనకాడకుండా పని చేసి గెలుస్తానని ధీమాతో ఆయన పావులు కదుపుతున్నారు. పనిలో పనిగా ఆయన రామచంద్రపురం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పర్యటిస్తూ ఆయా గ్రామాల్లో ప్రముఖులను, బిసి సంఘం నాయకులను తెలుగుదేశం పార్టీ నాయకులను కలుస్తూ మద్దతు కూడగడుతున్నారు. ఇప్పటికీ తెలుగుదేశం పార్టీలో సీట్ల పంచాయతీ తేలక పోవడంతో ఆశావహులు సీటు తమదంటే తమదంటూ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, సత్య స్కానింగ్ అధినేత డాక్టర్ కాదా వెంకటరమణ, ప్రధాన అభ్యర్థులు ఉండగా ప్రస్తుతం సుభాష్ కూడా సీటు కచ్చితంగా తనకే వస్తుందని ధీమాగా ఉండటంతో త్రిముఖ పోటి ఏర్పడినట్లయ్యింది. ఎన్నికల హడావిడి మొదలైనప్పటి నుంచి టిడిపి జనసేన కూటమి సీట్లు ఆశించిన వారి సంఖ్య పదిమందికి పైగానే ఉండటంతో చివరికి ఆశవహులంతా తమ ప్రయత్నం కొనసాగిస్తూనే ఉన్నారు. మిగిలిన వారంతా కొంత డీలా పడిపోగా చివరికి రెడ్డి సుబ్రహ్మణ్యం, కాదా వెంకటరమణ, వాసంశెట్టి శుభాష్ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇదిలా ఉండగా సుభాష్‌కు సీటు కేటాయించవద్దని రామచంద్రపురం నియోజకవర్గంలోని కాజులూరు మండలం నుంచి పలువురు పార్టీ అధినేత చంద్రబాబుకు ఫిర్యాదు చేశారు. అమలాపురం జిల్లాకు అంబేద్కర్ పేరు పెట్టినపుడు వ్యతిరేకంగా ఉద్యమం చేసిన సుభాష్‌కు సీట్ ఇస్తే దళితుల్లో వ్యతిరేకత వస్తుందని, మంత్రి పినిపే విశ్వరూప్ ఇంటిన తగలబెట్టిన కేసులో సుభాష్ ప్రథమ నిందితుడని చంద్రబాబుకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు కాపీలను సోషల్ మీడియాల్లో పోస్ట్ చేయడంతో హల్‌చల్ చేస్తున్నాయి. ఇప్పటికే సీట్లు పంచాయితీని తెలుగుదేశం జనసేన పార్టీలు ఎటు తేల్చకపోవడంతో ఆయా పార్టీల సీట్లు ఆశిస్తున్న అభ్యర్థులు అయోమయం నెలకొని ఉంది. రామచంద్రపురం నియోజకవర్గంలో ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ సీటు కోసం ముగ్గురు తీవ్రస్థాయిలో పోటీపడుతుండగా, జనసేన నుండి పోలిశెట్టి చంద్రశేఖర్, చిక్కాల దొరబాబు ముమ్మరంగా ప్రయత్నం చేస్తున్నారు.

రెడ్డి సుబ్రహ్మణ్యం

కాద వెంకట రమణ

వాసంశెట్టి సుభాష్

మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

రాష్ట్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందని రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక మండల పరిధిలోని చిందాడగరువులో రూ.రూ.35 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. జనతా కాలనీలో రూ.18 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. కామనగరువులో పంచాయతీ నిధులు రూ.25 లక్షలతో చిట్టెమ్మ చెరువులో నిర్మించిన సిసి రోడ్లను మంత్రి ప్రారంభించారు. జాతీయ రహదారులు గడప గడపకు మన ప్రభుత్వం నిధులైన రూ.35 లక్షలతో కామనగరువు చిట్టెమ్మ చెరువులో నిర్మించిన మండల పరిషత్ పాఠశాల, అంగన్‌వాడీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. రూ.కోటి వ్యయంతో కామనగరువు ఆర్ అండ్ బి రోడ్ నుండి పసిడి చెరువు వరకు నిర్మించిన బిటి రోడ్డును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో అమలు చేస్తూ గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడుతోందన్నారు. ప్రజా సంక్షేమానికి అండగా భరోసాగా నిలుస్తోందన్నారు. గతంలో ఎన్నడూ జరగని విధంగా నూతన సంస్కరణల ద్వారా విప్లవాత్మకమైన మార్పులు విద్య వైద్య రంగాల్లో తీసుకుని రావడంతో పాటు క్షేత్రస్థాయిలో చక్కని గ్రామ సచివాలయ పరిపాలన వ్యవస్థ ఏర్పాటు చేసి ఇంటి ముంగిటే సంక్షేమ ఫలాలు వైద్య సేవలు అందిస్తూ ఇతర రాష్ట్రాలకు మన రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోందన్నారు. అనంతరం స్కూల స్థల దాత గిడ్డి గనికమ్మను మంత్రి విశ్వరూప్ ఘనంగా సత్కరించారు. సర్పంచులు నక్కా అరుణ కుమారి, పి.గణేష్, ఎఎంసి చైర్మన్ దంగేటి డోలమణి రుద్ర, జెడ్‌పిటిసి పందిరి శ్రీహరి రామ్ గోపాల్, పంచాయతీరాజ్ ఇఇ పిఎస్.రాజకుమార్, మండల అధ్యక్షుడు బొంతు గోవిందశెట్టి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి విశ్వరూప్

సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

త్వరలో నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఇవిఎంలు స్ట్రాంగ్ రూములలో భద్రపరుచుట, అనంతరం లెక్కింపు కేంద్రాల ఏర్పాటుకు సిద్ధం చేసినట్టు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం ఆయన మాట్లాడారు. ఓటర్ జాబితా సంక్షిప్త సవరణలో పురోగతిని వివరించారు. కౌంటింగ్ లెక్కింపు కేంద్రాలకు అనువైన భవనంగా కాట్రేనికోనలోని శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలను ఎంపిక చేశామని, దీనికంటే మెరుగైన వసతులు గల భవనాలు ఉంటే రాజకీయ పార్టీలు తమ దృష్టికి తేవాలని కోరారు. పోలింగ్ పూర్తయిన పిదప జిల్లావ్యాప్తంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలన్నింటినీ శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో భద్రపరిచి వాటి పక్కనే లెక్కింపు హాలు సిద్ధం చేసినట్టు చెప్పారు. కళాశాల కింది భాగంలో కాక మొదటి రెండు అంతస్తుల్లో స్ట్రాంగ్ రూముల్లో భద్రపరుస్తామని చెప్పారు. కళాశాల ప్రధాన గేటు వద్ద కేంద్ర బలగాలు, రాష్ట్ర సెక్యూరిటీ బృందాలు స్ట్రాంగ్ రూములకు భద్రతను ఓట్ల లెక్కింపు వరకూ కల్పిస్తాయన్నారు. కళాశాలలో 10 లేదా 12 టేబుల్స్ ఏర్పాటుకు హాలులు లెక్కింపునకు స్ట్రాంగ్ రూములో పక్కనే అనువుగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఫారం-7 ఓట్ల తొలగింపునకు సంబంధించి మరణ ధ్రువపత్రం ఉంటేనే ఓట్లను తొలగిస్తున్నామని చెప్పారు. ఓటర్ జాబితాలో ఫోటోలు సక్రమంగా లేని మరణించిన వారి ఓట్లు జాబితాలో ఉన్నాయని ఇటీవల వివిధ దినపత్రికలలో వస్తున్న ప్రతికూల వార్తలపై ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టి సరిదిద్దుతున్నట్టు చెప్పారు. ఓటర్ జాబితాలో ఓటర్లను ఒక పోలింగ్ కేంద్రం నుంచి మరో పోలింగ్ కేంద్రానికి మార్పుకు సంబంధించి నోటీసులు ఇస్తూ ఒకచోట మాత్రమే ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చర్యలు చేపడుతున్నట్టు వెల్లడించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు ఉన్నదీ లేనిదీ పరిశీలన చేయవచ్చునని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులైన వికలాంగులకు తాగునీరు, రన్నింగ్ వాటర్‌తో మరుగుదొడ్డి, లేదా తాత్కాలిక మరుగుదొడ్డి, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఫర్నిచర్ వంటి సదుపాయాలపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఒ ఎం.వెంకటేశ్వర్లు, భారతీయ జనతా పార్టీ తరపున దూరి రాజేష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున వడ్డీ నాగేశ్వరరావు బహుజన సమాజ్ పార్టీ తరపున కాశీ లక్ష్మీ భవాని ఆమ్ ఆద్మీ పార్టీ తరపున పి పవన సూర్య ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శుక్లా

పోటీలకు ఎంపికైన విద్యార్థులు

బాక్సింగ్ పోటీలకు విద్యార్థులు

కొత్తపేట : సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీలకు గంటి జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులు 9 మంది ఎంపికైనట్టు హెచ్‌ఎం అక్కిరెడ్డి వెంకటేశ్వరరావు తెలిపారు. ఫిబ్రవరి 29 నుంచి మార్చి 3వ తేదీ వరకు విశాఖపట్నంలోని గోపాలపట్నం జెడ్‌పి హైస్కూల్లో బాక్సింగ్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలకు కె.శ్రీసత్య రాణి, బి.రంజిత, జి.హర్షిత, ఎస్.మాధురి, కె.అశ్విని, ఎస్.పూర్ణచంద్, ఎం.ప్రణీత్, ఎన్.రాబిన్, ఎస్.లోకేష్ ఎంపికైనట్లు చెప్పారు. ఫిజికల్ డైరెక్టర్ వి.భువనేశ్వరిని, ఎంపికైన విద్యార్థులను ఎంఇఒ ఎం.హరిప్రసాద్ అభినందించారు.

విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రైతులు ఆందోళన

స్మార్ట్ మీటర్లపై రైతుల ఆందోళన

ప్రజాశక్తి - అంబాజీపేట

రైతులకు ఉచిత విద్యుత్ స్థానే స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం పట్ల రైతులు అంబాజీపేట విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సోమవారం ఆందోళన చేపట్టారు. రైతులకు ఇస్తున్న ఉచిత విద్యుత్ బిల్లు దఫదఫాలుగా కాకుండా ఒకేసారి ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. పూర్తి స్థాయిలో ఉచిత కరెంటు ఇచ్చి వేసవి ఉష్ణోగ్రత తీవ్రత దృష్ట్యా కొబ్బరి తోటలకు నీటి తడులు పెట్టేందుకు పూర్తి స్థాయిలో విద్యుత్ ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. అధికారుల అవగాహన కార్యక్రమంలో వారు నిరసన తెలిపారు. దొంగ నాగేశ్వరరావు, పత్తి దత్తుడు, ముత్యాల జమీలు, ఉప్పుగంటి భాస్కరరావు, కొర్లపాటి కోటబాబు, పేరి శ్రీనివాసరావు, కొర్లపాటి చంటి పాల్గొన్నారు.

స్పందనలో సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి-అమలాపురం

జగనన్నకు చెబుదాం, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో అర్జీదారుల సంతృప్తే ధ్యేయంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా జిల్లాస్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని గోదావరి భవన్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమాలను జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, డిఆర్‌ఒ ఎం.వెంకటేశ్వర్లుతో కలిసి జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి వచ్చిన అర్జీదారులను సాదరంగా ఆహ్వానించి, మర్యాదపూర్వకంగా సమస్యలను అడిగి తెలుసుకుని అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను సత్వరమే పరిష్కారించాల్సిందిగా స్థానికంగా ఉన్న అందుబాటులో ఉన్న ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. మండల స్థాయి నుంచి వచ్చిన సమస్యలను సంబంధిత తహాశీల్దార్లు, ఎంపిడిఒలతో వర్చువల్ విధానంలో సంప్రదించి అర్జీదారులకు తగు పరిష్కార మార్గాలు చూపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం 228 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన ప్రతి వినతినీ క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారిస్తూ నాణ్యమైన పరిష్కార మార్గాలు చూపాలన్నారు. అర్జీదారుల్లో విశ్వసనీయతను పెంపొందించాలన్నారు. గడువు దాటిన అర్జీలు లేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా ఒకే అంశంపై పదే పదే అర్జీలు నమోదు కాకుండా అర్జీల పరిష్కార సరళిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ బి.శివ శంకర్ ప్రసాద్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ ఎస్.మధుసూదన్, నోడల్ అధికారి కె.భీమేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం.దుర్గారావు దొర, సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి పి.జ్యోతిలక్ష్మి దేవి, డిఎఒ వి.కృష్ణకుమారి, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి పి.జ్యోతిలక్ష్మి దేవి, డిఎస్‌ఒ ఎ.పాపారావు, జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు, వికాస జిల్లా మేనేజర్ జి.రమేష్ పాల్గొన్నారు.

అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్

27న వైద్య ఆరోగ్య శాఖ గ్రీవెన్స్

అమలాపురం : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఈ నెల 27న ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ దుర్గారావు దొర సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న సిబ్బంది జీతభత్యాలకు సంబంధించిన సమస్యలపై గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కావున జీతభత్యాలకు సంబంధించిన సమస్యలు ఉన్నవారు. ఈ గ్రీవెన్స్‌కు హాజరై తమ సమస్యలను లిఖితపూర్వకంగా అందించాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు

కార్టూ'నిజం'

అన్నింటిలోనూ దౌర్జన్యాలు, గూండాయిజం, దొంగోట్లు, రిగ్గింగూ... కష్టం సార్?

నామనను ఓదారుస్తున్న ఎంఎల్ఎ రాపాక, తదితరులు

కృష్ణవేణి మృతికి పలువురి సంతాపం

ప్రజాశక్తి -మామిడికుదురు, అయినవిల్లి

సతీ వియోగంతో బాధ పడుతున్న జెడ్‌పి మాజీ చైర్మన్ నామన రాంబాబును సోమవారం పలువురు ప్రముఖులు పరామర్శించారు. ఆయన సతీమణి కృష్ణవేణి భౌతిక కాయానికి వారు నివాళులర్పించి సంతాపం తెలిపారు. రాజోలు ఎంఎల్ఎ రాపాక వరప్రసాద్, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, మాజీ ఎంఎల్ఎ పాముల రాజేశ్వరీదేవి, మాజీ ఎంపీ అయితాబత్తుల బుచ్చిమహేశ్వరరావు, బిజెపి నాయకులు యాళ్ల దొరబాబు, మంగిన భూదేవి, టిడిపి నాయకులు రెడ్డి అనంత కుమారి, డొక్కా జగన్నాథం, ఆకుల రామకృష్ణ, గంటి హరీష్ మాథుర్, కొత్తపేట మాజీ ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, గుండెబోగుల పెదకాపు, బడుగు భాష్కర జోగేష్ నివాళులర్పించారు.

వేగుళ్లను సత్కరిస్తున్న పలువురు నాయకులు

వేగుళ్లకు టికెట్ కేటాయింపుపై హర్షం

ప్రజాశక్తి-మండపేట

మండపేటల టిడిపి అభ్యర్థిగా వేగుళ్ల జోగేశ్వర రావుకు అధిష్టానం మరోసారి టికెట్ కేటాయించడంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. రెండు రోజుల నుంచి మండపేట పట్టణం, మూడు మండలాల నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్థానిక టిడిపి కార్యాలయానికి చేరుకుని ఎంఎల్ఎ వేగుళ్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయను సత్కరించి తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు.

వాకర్స్‌తో మాట్లాడుతున్న కమిషనర్

పార్కులో పారిశుధ్య నిర్వహణ పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

పారిశుధ్య నిర్వహణ పరిశీలనలో భాగంగా మున్సిపల్ కమిషనర్ బి.రాము సోమవారం స్థానిక బురుగుంట చెరువు చుట్టూ ఉన్న వైయస్సార్ పార్క్‌ను పరిశీలించారు. చెరువులో ఉన్న చెత్తా చెదారాలను ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం వాకర్స్‌తో కొద్దిసేపు ముచ్చటించారు. మరికొద్ది రోజుల్లో వైయస్సార్ పార్క్‌ను అన్ని సదుపాయాలతో కూడిన పార్కుగా రూపొందిస్తున్నామని, వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత పార్కుకు వచ్చే ప్రతి ఒక్కరిపై ఉంటుందని తెలిపారు. అంతే కాక విధిగా ప్రతి పార్కులోనూ వాకర్స్ అసోసియేషన్స్ ఏర్పాటు చేసుకోవాలని దానికి తన పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు.

భవన నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న శ్రీవకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి సోమవారం విజయవాడ పట్టణం ప్రసాదంపాడుకు చెందిన గంధం రాజేష్ కుమార్ దుర్గా దేవి దంపతులు రూ.5 లక్షల విరాళం అందించారు. చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు కిషోర్ కుమార్‌కు అందజేశారు. వీరికి ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీ బుధవారం ప్రాంతీయ మెగా జాబ్ మేళాను రాజమహేంద్రవరం కేంద్రంగా మార్గాని ఎస్టేట్స్‌లో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్‌లో మెగా జాబ్ మేళా సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ మెగా జాబ్ మేళాలో 100 కంపెనీలు, 4000 ఖాళీలు భర్తీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. ఈ జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, డిఆర్‌ఒ ఎం.వెంకటేశ్వర్లు డిఆర్‌డిఎ పీడీ శివ శంకరప్రసాద్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పికెపి.ప్రసాద్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకమాన్ నాగబాబు రాజ్ కుమార్ వికాస పీడీ జి.రమేష్ పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాకు సంబంధించి మరిన్ని వివరాల కోసం 9603161039, 9133912947లో సంప్రదించాలన్నారు.

భారతీయ రిజర్వ్ బ్యాంకు 2016 నుంచి ఏటా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాన్ని నిర్వహించడం ద్వారా ఆర్థిక అక్షరాస్యతను పెంపొందిస్తోం కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను కూడా ఆయన ఆవిష్కరించారు. సైబర్ నేరాలు జరగకుండా ప్రతి ఖాతాదారుడూ తమ బ్యాంక్ ఖాతా వివరాలను ఎవరికీ తెలియజేయరాదని ఆయన సూచించారు. దేశవ్యాప్తంగా ప్రజల్లో ఒక నిర్దిష్ట అంశంపై ఆర్థిక విద్య సందేశాలను విస్తతంగా ప్రచారం చేస్తోందన్నారు. తద్వారా ప్రజలు మెరుగైన అవగాహనను పెంపొందించుకొని బ్యాంకు ఖాతాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం ఫిబ్రవరి 26 నుండి మార్చి 01, 2024 వరకు, నిర్వహించి మేక్ ఎ రైట్ స్టార్ట్: బికమ్ ఫైనాన్షియల్లీ స్మార్ట్" అనే థీమ్‌పై విస్తత ప్రచారం చేయనున్నాదన్నారు. పొదుపుగా నిధులు వినియోగం, సైబర్ నేరాలు ఆస్కారం లేకుండా భద్రత ఏర్పరచుకోవడం వంటి అంశాలలో సోమవారం నుంచి వారం రోజులపాటు ఈ అవగాహన సదస్సులు నిర్వహిస్తారన్నారు. విద్యార్థులకు బ్యాంకింగ్ అవసరాలు, డిజిటల్ పేమెంట్లు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండే విధంగా అవగాహనను పెంపొందించాలన్నారు. ఈ అక్షరాస్యత వారోత్సవాల్లో జిల్లా లీడ్ బ్యాంక్, ఇతర బ్యాంకర్లు సమన్వయంతో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను సఫలీకృతం చేయాలని ఆయన ఆదేశించారు.

మార్చి 3న బూత్ స్థాయిలో, 4, 5 తేదీల్లో ఇంటింటికీ తిరిగి పల్స్ పోలియో చుక్కల మందు వేసే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిసారీ రెండు చుక్కలు పల్స్ పోలియో మందు వేస్తూ పల్స్ పోలియో వ్యాధి ప్రబలకుండా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయనాక్నరు. మనదేశంలో పల్స్ పోలియో కేసులు నమోదు కానప్పటికీ సరిహద్దు దేశాల్లో కేసులు నమోదవుతున్న దృష్ట్యా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మార్చిలో ఒక రౌండ్ పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని చెప్పారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-మండపేట

ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పట్టణ ఎస్ఐ నాంచారయ్య అన్నారు. సోమవారం స్థానిక రాజారత్న జంక్షన్ వద్ద ఆయన తన సిబ్బందితో కలిసి పలు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలకు చాలా వరకు వాహనాలు నడిపేవారి నిర్లక్ష్యమే కారణమవుతోందన్నారు. మద్యం మత్తు, సరైన శిక్షణ లేకుండా, కాలం చెల్లిన, సరైన దస్త్రాలు లేని వాహనాలే ప్రమాదాలకు కారణమౌతున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరికీ ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన ఉండాలన్నారు. వాహనాలను ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేసి ప్రయాణికులకు, స్థానికులకు ఇబ్బంది కలిగించవద్దన్నారు. ట్రిపుల్ రైడింగ్, సరైన పత్రాలు లేని ఇతర 10 మంది వాహనదారుల నుంచి రూ.1350 రూపాయల ఈ చలన వసూలు చేసినట్లు ఆయన తెలిపారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ

టిడిపి, జనసేనతో మహిళా సాధికారత

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

టిడిపి, జనసేన ప్రభుత్వంలోనే మహిళా సాధికారత సాధ్యమని టిడిపి సీనియర్ నాయకులు పోతుల సుభాష్ చంద్రబోస్ అన్నారు. జనుపల్లిలో సోమవారం మహిళలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలకు మహాశక్తి పథకం ద్వారా 18 ఏళ్లు నిండిన స్త్రీకి అడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500, తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికీ ఏడాదికి రూ.15 వేలు, దీపం పథకం ద్వారా ప్రతి కుటుంబానికీ ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ ద్వారా చంద్రబాబు స్పష్టమైన హామీ ఇచ్చారని గుర్తు చేశారు.

పత్రాలు అందిసున్న ఎంఎల్ఎ చిట్టి బాబు

ఇళ్ల స్థలాల హక్కు పత్రాల పంపిణీ

ప్రజాశక్తి -మామిడికుదురు

పేదల సొంతింటి కల సిఎం జగన్‌తోనే సాధ్యమైందని ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. మామిడికుదురు మండల పరిషత్ కార్యాలయంలో నవ రత్నాలు-పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలో 11 గ్రామాల్లో 646 మంది లబ్ధిదారులకు ఇంటి స్థలాల హక్కు పత్రాలను ఎంఎల్ఎ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కుసుమ వనజ కుమారి శ్రీధర్, జెడ్‌పిటిసి కె.అంజిబాబు, సర్పంచులు కొనుకు ప్రేమ జ్యోతి, గుబ్బల దుర్గ, జాలెం రమణకుమారి, బి.శ్రీనివాస్ మండలవైఎస్ ఆర్ అధ్యక్షులు కొమ్ముల రాము, బాల బాలాజీ ఆలయ చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, కడి శ్రీనివాస్, తహాశీలార్దరు ఎరికమ్మ, ఎఒ కారుపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వృద్ధురాలు ఆత్మహత్య

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కుటుంబసభ్యుల పలకరింపు కరువై ఓ మహిళ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన స్థానిక కాకినాడరూరల్ మండలం బోట్ క్లబ్ వద్ద చోటుచేసుకొంది. సర్పవరం పోలీసులు అందించిన వివరాలు ప్రకారం.. కాకినాడ కాళ్ల సరోజు (70) తన భర్తతో కలిసి గత కొంతకాలంగా నాగమల్లి తోట బోట్ క్లబ్ ఏరియాలో నివసిస్తున్నారు. భర్త బ్యాంకులో పనిచేసి రిటైర్ అయ్యారు. పిల్లలు దూర ప్రాంతాల్లో తమ ఉద్యోగాల నిమిత్తం వెళ్ళిపోయారు. ఈక్రమంలో తనతో మాట్లాడడానికి ఎవరూ లేరంటూ భాధపడుతూ ఉండేవారు. మానసికంగా ఇబ్బంది పడటంతోపాటు, ఆరోగ్య సమస్యలు తేలేత్తాయి. సోమవారం ఉదయం బోట్ క్లబ్ చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని సహాయ చర్యలు చేపట్టి మృతదేహన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు

ప్రజాశక్తి -మామిడికుదురు

పెదపట్నంలంకకు చెందిన ముత్తాబత్తుల రవిని కులం పేరుతో దూషించి దాడి చేసిన అదే గ్రామానికి చెందిన గుండాబత్తుల తరుణ్‌పై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేశామని నగరం ఎస్ఐ పి.సురేష్ తెలిపారు. శనివారం రాత్రి తనపై దాడి చేసారని రవి ఫిర్యాదు చేసారన్నారు. రవిపై తరుణ్ చేసిన ఫిర్యాదుపై కూడా కౌంటర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

గాయపడిన యువకుడు మృతి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

రోడ్డు ప్రమాదంలో గాయపడి అమలాపురం కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అమలాపురానికి చెందిన యండమూరి లోకేష్(22) సోమవారం మృతి చెందాడు. ఈ నెల 18న సిరిపల్లి మునిపల్లి రోడ్లో వెళ్తూ మండల పరిధిలోని అనాతవరం పంచాయతీ గుబ్బలవారి పాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. ఆ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన లోకేష్ సోమవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మతదేహనికి అమలాపురం ఏరియా ఆసుపత్రిలో ముమ్మిడివరం సిఐ ఎన్ కొండయ్య పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ధవళేశ్వరం గ్రామంలో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని, వ్యభిచారం నిర్వహిస్తున్న నిర్వాహకులను పోలీసులు అరెస్టు చేశారు. నిర్వాహకురాలితో పాటు విటుడిని అదుపులోకి తీసుకున్నారు. డబ్బుకు ఆశపడి వ్యభిచారానికి వచ్చిన ఇద్దరు మహిళలను సంరక్షించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి, కుటుంబ సభ్యులకు అప్పగించారు. వీరిని పట్టుకోవడంలో కీలక పాత్ర వహించిన సిఐ బి.తులసీధర్, ఎస్ఐ వి.క్రాంతి కుమార్, ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఎస్పి అభినందించారు.

టిడిపి సభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-కొత్తపేట

ఈ నెల 28న తాడేపల్లిగూడెంలో నిర్వహించే తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి సభకు కొత్తపేట నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని మాజీ ఎంఎల్ఎ, టిడిపి అభ్యర్థి బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. సోమవారం కొత్తపేట శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి సమావేశంలో ఆయన మాట్లాడారు. తనను ఉమ్మడి అభ్యర్థిగా ప్రకటించిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కు, సహకరించిన ఇరు పార్టీల శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. వైసిపి పాలనను అంతమొందించి ప్రజాపాలన తీసుకురావడానికి అందరూ కృషి చేయాలని కోరారు. తాడేపల్లిగూడెంలో ఉమ్మడి సభను విజయవంతం చేయడం ద్వారా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో వైసిపి ఓటమి సంకేతాలు పంపాలని అన్నారు. కొత్తపేట నియోజకవర్గం నుంచి టిడిపి, జనసేన శ్రేణులు ఏవిధంగా వెళ్లాలనేది ఈకార్యాచరణ రూపొందించుకున్నామని సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం రైతు ప్రధానకార్యదర్శి ఆకుల రామకృష్ణ, పల్లి శాంత కుమారి, చిక్కం శివాజీ నాయుడు, డిఎస్‌పి నాయుడు బాబీ, వాకాడ శ్రీను, వెలుగుబంటి సాయి, చోడపనీడి సూరిబాబు, బండారు గంగరాజు, పాల్గొన్నారు

సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్ మధుసూదన్

ఇవిఎంలపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-అయినవిల్లి

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై మహిళలకు అవగాహన ఉండాలని డిప్యూటీ కలెక్టర్ మధుసూదన్ రావు పేర్కొన్నారు. సోమవారం అయినవిల్లి మండల మహిళా సమాఖ్య ఆఫీస్‌లో డ్వాక్రా మహిళలకు ఇవిఎంలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న ప్రస్తుత తరుణంలో ప్రజలకు ఇవిఎం ద్వారా ఓటింగ్‌పై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు. సాంకేతకతపై పలు అనుమానాలను మహిళలకు నివృత్తి చేశారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఉదయం సమాఖ్య ఆఫీస్‌లో ప్రకృతి వ్యవసాయంపై సెర్ప్ నుంచి గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, సిఇఒ ఇంతియాజ్, రైతు సాధికార సంస్థ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మహిళలు శిక్షణ పొందారు. ఈ కార్యక్రమంలో అయినవిల్లి తహశీల్దారు డిఎల్.ప్రమధ్వర, డిఆర్‌డిఎ ఎపిఎం ఎం.వెంకటేశ్వర రావు, ఆర్ఐ విహారి, మండల సమాఖ్య అధ్యక్షురాలు బి.శాంతి, పి.ప్రశాంతి, సత్య దేవి, సిసిఎం దుర్గా, అకౌంటెంట్ భవాని పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి

ప్రజాశక్తి - ఏలేశ్వరం(కాకినాడ జిల్లా)

కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో సోమవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. మృతులు బాపట్లకు జిల్లా నక్కబొక్కలపాడుకు చెందిన వారు. ప్రత్తిపాడు సిఐ శేఖర్‌బాబు తెలిపిన వివరాల మేరకు ఒడిశా నుంచి బాపట్లకు వైపు వెళ్తున్న లారీ టైరు పంక్చర్ కావడంతో ప్రత్తిపాడులోని పాదాలమ్మ గుడి వద్ద 216వ నెంబర్ జాతీయ రహదారి పక్కన నిలిపారు. లారీ డ్రైవర్ నక్కబొక్కలపాడుకు చెందిన దాసరి శివప్రసాద్ ఈ విషయాన్ని అదే రూటులో మరో లారీలో వస్తున్న అతని సోదరుడు దాసరి కిశోర్‌కు తెలిపారు. దీంతో కిశోర్ కూడా లారీలో అక్కడకి చేరకున్నారు. పాదాలమ్మ గుడివద్ద వృద్ధాశ్రమంలో పనిచేస్తున్న మలికి లోవరాజు సాయంతో శివప్రసాద్, కిశోర్, లారీ క్లీనర్ బండి నాగయ్య పంక్చరు పడిన లారీ టైరును బాగు చేస్తున్నారు. ఈ సమయంలో విశాఖ నుంచి రాజమహేంద్రవరం వైపు వెళ్తున్న ఆర్‌టిసి బస్సు వేగంగా వచ్చి వీరిని ఢీకొని ఆగకుండా వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో డ్రైవర్లు దాసరి శివప్రసాద్(43), దాసరి కిశోర్(37), బండి నాగయ్య(27), స్థానికుడు మలికి లోవరాజు(30) అక్కడి కక్కడే మృతి చెందారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పత్తిపాడు సిఐ శేఖర్‌బాబు, ఎస్ఐ పవనకుమార్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాలను ప్రత్తిపాడు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఢీకొట్టి వెళ్లిపోయిన బస్సును రాజానగరంలో పట్టుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు.

ఘటనా ప్రాంతంలో చెల్లాచెదురుగా పడి ఉన్న మృతదేహాలు

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. ఎస్.యానాంలో సోమవారం సర్పంచ్ జోగి రాజేశ్వరి అధ్యక్షతన చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి విశ్వరూప్ పాల్గొన్నారు. గ్రామంలో రూ.95 లక్షలతో నిర్మించిన మహాత్మా జ్యోతీరావు పూలే కమ్యూనిటీ హాల్, రూ.20.50 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం, రూ.24.50 లక్షలతో నిర్మించిన పశువుల ఆసుపత్రి, రూ.95 లక్షలతో నిర్మించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్, రూ.43.60 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయ భవనం, రూ.43 లక్షలతో నిర్మించిన సిసి డ్రైన్లను మంత్రి విశ్వరూప్ ప్రారంభించారు. రూ.43 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు, డ్రైన్ మరో రూ.15 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు డ్రైన్, రూ.28.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఒహెచ్ఆర్ ట్యాంకు నిర్మాణానికి, రూ.40 లక్షలతో నిర్మించనున్న గొల్లపల్లి వారి పేట సిసి రోడ్డు నిర్మాణాలకు మంత్రి విశ్వరూప్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న సిఎం జగన్‌ను మరోసారి సిఎంగా చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి దంగేటి వీర అచ్యుత జానకి, జెడ్‌పిటిసి గెడ్డం సంపదరావు, సర్పంచుల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, ఎంపిటిసిల సమాఖ్య మండల అధ్యక్షుడు పెట్టా అప్పారావు, సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, ఎంపిటిసి కొంకి ఏడుకొండలు, వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి, ఎఎంసి చైర్మన్ దంగేటి డోలామణి, వైస్ చైర్మన్ బడుగు మేరీ కుమారి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంగేటి రాంబాబు, డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యులు జిన్నూరి వెంకటేశ్వరరావు, వైసిపి సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడు పెయ్యల రమణ, సచివాలయాల మండల కన్వీనర్ కొటుం లోవరాజు, ఓగూరి విజయ్ కుమార్, తహశీల్దార్ టి.మల్లికార్జునరావు, ఎంపిడిఒ కెవి.ప్రసాద్ పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరించిన మంత్రి విశ్వరూప్

యానాం వార్తలు

నివాసాల వద్ద చేపల వ్యాపారం

జనవాసాల మధ్య చేపలు, రొయ్యల వ్యాపారం

ప్రజాశక్తి - యానాం

యానాం ఫెర్రీ రోడ్డు, వెంకటరత్నం నగర్ కొత్త మసీదు వీధిలో జనవాసాల మధ్య చేపలు, రొయ్యల వ్యాపార కార్యకలాపాలతో ప్రజలకు ఇక్కట్లు పడుతున్నారు. నివాసాలకు దూరంగా చేయవలసిన వ్యాపారం ఇళ్ల మధ్యలో చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా రాత్రీ పగలు చేపలు వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. దీంతో భరించలేని దుర్వాసన వెదజల్లుతుందని ప్రజలు చెబుతున్నారు. చేపలు, రొయ్యల వ్యర్థాలతో పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా మారుతున్నాయిని, కుక్కలు, కోళ్లు, కాకులు వ్యర్థాలను ఇళ్ల మధ్య రోడ్లపై వదిలేస్తుండటతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ డ్రెయిన్ సదుపాయం కూడా లేకపోవడంతో పరిస్థితి దారుణంగా ఉందని, రాత్రీ పగలు తేడా లేకుండా ఆటోలలో చేపలు, రొయ్యలు లోడింగ్ అన్ లోడింగ్ చేయడం వల్ల చాలా ఇబ్బందికరంగా ఉంటుందని ప్రజలు చెబుతున్నారు. చేపలు, రొయ్యల వ్యర్థాలు నుంచి వచ్చే దుర్వాసన వల్ల శ్వాసకోశ వ్యాధులు, ఫ్లూ వంటి రోగాలు వచ్చే ప్రమాదం ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జనవాసాల మధ్య చేస్తున్న ఈ వ్యాపారాన్ని ప్రజలకు ఇబ్బంది లేకుండా మరో ప్రాంతానికి తరలించాలని ప్రజలు కోరుతున్నారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

ఒఎన్‌జిసి పరిహారం ప్రభుత్వ ఖాతాలో జమ

ప్రజాశక్తి - యానాం

మత్స్యకారులకు సంబంధించి ఒఎన్‌జిసి చెల్లించాల్సిన నష్టపరిహారం పుదుచ్చేరి ప్రభుత్వ ఖాతాలో సోమవారం జమ చేసినట్లు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి త్వరలో ప్రభుత్వ ఖాతా నుంచి 5289 మంది లబ్ధిదారులకు నేరుగా తమ బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. మత్స్యకారులు ఎవరు ఒక్క రూపాయి కూడా ఎవరికి ఇవ్వాల్సిన పనిలేదని అన్నారు.

ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ రాపాక, ఎంఎల్‌సి ఇజ్రాయిల్

పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

ప్రజాశక్తి -మామిడికుదురు

పేదలకు చేరువలో సంక్షేమ పథకాలు, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధిని చూసి జగనన్నకు తోడుగా నిలవాలని రాజోలు ఎంఎల్ఎ రాపాక వరప్రసాద్, ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ కోరారు ఈదరాడలో సోమవారం రూ.25 లక్షలతో నిర్మించిన నూతన సచివాలయం, రూ.20.80 లక్షలతో నిర్మించిన హెల్త్ క్లినిక్, రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాలను ఎంఎల్‌సితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన 7 గ్రామాల్లో 336 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రజల వద్దకు పాలన తీసుకు రావాలనే లక్ష్యంతో గ్రామాల్లో సచివాలయాలు, కొత్త జిల్లాల ఏర్పాటు సిఎం జగన్‌కే సాధ్యమయ్యిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కుసుమ వనజకుమారి శ్రీధర్, జెడ్‌పిటిసి కె.అంజిబాబు, సర్పంచ్ చుట్టగుళ్ల లక్ష్మీ రమేష్ బాబు, రాజోలు ఎఎంసి చైర్మన్ గుబ్బల రోజారమణి, వైసిపి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సూరిసెట్టి బాబీ, కటకంసెట్టి ఆదిత్య, బొలిసెట్టి భగవాన్, తాడి సహదేవ్, చేట్ల సత్యనారాయణ, వై.తాత బుజ్జి, అడపా వెంకట రత్నం, తహశీల్దారు ఎరికమ్మ, కార్యదర్శి పివికె.రాజు పాల్గొన్నారు.

చెత్త పేరుకుపోవడంతో మంత్రి ఆగ్రహం

ప్రజాశక్తి- కడియం

కడియం-దుళ్ల రోడ్డులో చెత్త పేరుకుపోవడంతో మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్త పేరుకుపోవడంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అటుగా వెళ్లిన మంత్రి దీన్ని గుర్తించి వెంటనే ఎంపిడిఒ జి.రాజ్‌మనోజ్‌కు ఫోన్ చేశారు. తక్షణం చెత్తను తొలగించాలని ఆదేశించారు. దీంతో ఇఒపిఆర్‌డి విక్టర్ బాబును హుటాహుటిన ఎంపిడిఒ అక్కడికి పంపి చెత్త తొలగింపు పనులను చేపట్టారు. ఇఒపిఆర్‌డి వెంట దుళ్ల సర్పంచ్ కొండపల్లి పట్టియ్య తదితరులున్నారు.

జనసేన ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

ప్రజాశక్తి - గోపాలపురం

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన యువకుడికి జనసేన పార్టీ తరపున రూ.25వేల ఆర్థిక సాయం అందించామని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సోమరాజు తెలిపారు. ప్రమాదానికి గురైన చిట్యాలకు చెందిన గంగులకుర్తి రమేష్‌బాబును పార్టీ నాయకులతో కలిసి ఆయన సోమవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పార్టీ తరపున రూ.25 వేల సాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. భవిష్యత్‌లోనూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కష్టాల్లో ఉన్నవారికి తక్షణ సహాయం అందించడమే జనసేన పార్టీ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పోల్నాటి రాజేంద్ర, ఉపాధ్యక్షులు పోసిన గణపతి, సూర్య భగవాన్, పగడాల మల్లిబాబు, వీరమళ్ల శ్రీను, జనసైనికులు పాల్గొన్నారు

కాకినాడ జిజిహెచ్ వికేంద్రీకరణ అత్యవసరం

కాకినాడ : జిజిహెచ్ వికేంద్రీకరణ చేయాల్సిన అవసరం ఉందని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఓ ప్రకటనను విడుదల చేశారు. కాకినాడ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి మండలి నిర్వహణ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉందన్నారు. ఫలితంగానే ఒక బెడ్‌పై ముగ్గురు రోగులకు వైద్యం అందించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. వికేంద్రీకరణ పేరిట జిల్లాల సంఖ్యను పెంచిన ప్రభుత్వం కొత్త జిల్లాల్లో ప్రభుత్వాసుపత్రుల వికేంద్రీకరణ చేయలేదన్నారు. లిఫ్ట్ మరమ్మతులకు గురికావడం, నిర్మాణం కాని భవనాలు, గుండెవ్యాధి, గ్యాస్ట్రో ఎంట్రాలజీ సేవలు లోపించడం వంటివి జరుగుతున్నాయని అన్నారు.

భవిష్యత్తుకు గ్యారెంటీలో ఆదిరెడ్డి వాసు

రాజమహేంద్రవరం : ఒక్క అవకాశం ఇవ్వండి... నగరంలో నెలకొన్న సమస్యలన్నింటికి పరిష్కారం చూపిస్తామని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్(వాసు) అన్నారు. 1వ డివిజన్‌లో టిడిపి నగర కమిటీ అధ్యక్షుడు రెడ్డి మణేశ్వరరావు పర్యవేక్షణలో మాజీ కార్పొరేటర్ కడలి రామకృష్ణ ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, నగర కమిటీ ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకి రామయ్య తదితరులతో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మేజర్ సమస్యలకు టిడిపి, జనసేన కూటమి అధికారంలోకి రాగానే శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. మ్యానిఫెస్టో కరపత్రాలు, అలాగే జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ముద్రించిన కర పత్రాలను ప్రజలకు పంచారు. ఈ కార్యక్రమంలో కట్టా సత్యనారాయణ, రుద్ర, పుల్లూరి శ్రీను, కుంచె ఏసుబాబు, సురేష్, కిషోర్, ఎస్.కుమారి, స్వర్ణ, బి.సురేష్, సుబ్రహ్మణ్యం, మేడికొండ వాసు పాల్గొన్నారు.

అబ్రహం లింకన్ ను సన్మానిస్తున్న సభ్యులు

రుద్రయ్య చౌదరికి ఘన నివాళి

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రముఖ విద్యావేత్త, బహుముఖ ప్రజ్ఞాశీలి డాక్టర్ గరిగిపాటి రుద్రయ్య చౌదరికి పలువురు సోమవారం ఘనంగా నివాళ లర్పించారు. మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ కె.అబ్రహం లింకన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నేటి సమాజంలో సామాజిక శాస్త్రాల అధ్యయనం, ఆవశ్యకత అనే అంశంపై స్మారకోపన్యాసం చేసారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ చెలికాని స్టాలిన్ మాట్లాడుతూ రుద్రయ్య చౌదరి గొప్ప దార్శనికుడని, సమాజ శ్రేయస్సుకు తన వంతు కృషి చేసిన మహనీయుడని పేర్కొన్నారు. మోడరన్ విద్యాసంస్థల అధినేత జివి.రావు మాట్లాడుతూ రుద్రయ్య చౌదరి విద్యార్థి లోకానికి దిక్సూచిగా నిలిచిన విద్యావేత్త అన్నారు. పలువురు వక్తలు రుద్రయ్య చౌదరితో తమకు గల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.అనంతరం ప్రొఫెసర్ డాక్టర్ కె.అబ్రహం లింకన్ ఇటీవల జెఇఇ మెయిన్స్ పోటీ పరీక్షల్లో జూనియర్ కాలేజీ విద్యార్థులు సాధించిన అత్యుత్తమ ఫలితాలు, మోడరన్ కాంపిటేటివ్ సెల్‌కు సంబంధించిన వివరాలతో ప్రచురించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మోడరన్ మెరిట్ విద్యార్థులకు రుద్రయ్య చౌదరి ఎండోమెంట్ ట్రస్ట్ తరపున నగదు పురస్కారాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు గరికపాటి సూర్యనారాయణ, ఇంటర్మీడియట్ ప్రిన్సిపల్ సిహెచ్.రాజేష్, రుద్రయ్య చౌదరి శిష్య బృందం, మోడరన్ విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

యువకునికి జనసేన సాయం

ప్రజాశక్తి - గోపాలపురం

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన యువకుడికి జనసేన పార్టీ తరపున రూ.25వేల ఆర్థిక సాయం అందించామని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సోమరాజు తెలిపారు. ప్రమాదానికి గురైన చిట్యాలకు చెందిన గంగులకుర్తి రమేష్‌బాబును పార్టీ నాయకులతో కలిసి ఆయన సోమవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పార్టీ తరపున రూ.25 వేల సాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. భవిష్యత్‌లోనూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కష్టాల్లో ఉన్నవారికి తక్షణ సహాయం అందించడమే జనసేన పార్టీ ధ్యేయమన్నారు. పోల్నాటి రాజేంద్ర, ఉపాధ్యక్షులు పోసిన గణపతి, సూర్య భగవాన్, పగడాల మల్లిబాబు, వీరమళ్ల శ్రీను పాల్గొన్నారు.

టిడిపిలోకి 'గుత్తుల'

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

12వ డివిజన్‌కు చెందిన చంద్ర ఫైనాన్స్ అధినేత గుత్తుల వెంకటనారాయణ సోమవారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. తిలక్ రోడ్‌లోని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో టిడిపి, జెఎస్‌పిల ఉమ్మడి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్(వాసు) కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపి నాయకులు తలారి భాస్కర్, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు చాపల చిన్న రాజు పాల్గొన్నారు.

ఉత్సాహంగా వీరభద్ర స్వామి సంబరం

అంబాజీపేట : గంగలకుర్రు పరిధిలోని అరిగెలవారి పాలెంలో సోమవారం వీరభద్రస్వామి సంబరం ఉత్సాహంగా నిర్వహించారు. వెంకట శ్రీనివాసరావు, సత్య వరలక్ష్మి దంపతులు, బసవా నెయ్యి కుమార్, యామిని దంపతులు భారీ అన్నదానం నిర్వహించినట్లు ఆలయ కమిటీ తెలిపింది.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం, కూనవరం గ్రామానికి చెందిన సుందరనీడి ఈశ్వరరావు, S/o. వెంకట సత్యనారాయణమూర్తి వ్యవసాయ భూముల ఒరిజినల్ దస్తావేజు టైటిల్ డీడ్ పడిపోయినవి. కూనవరం నుండి గొల్లవిల్లి సెంటర్‌కు జిరాక్స్ తీయించుకోవడానికి ఈనెల 15-2-2024న ఆటోలో వెళుతుండగా గొల్లవిల్లి సెంటర్ సమీపంలో కవర్లో ఉంచిన ఒరిజినల్ దస్తావేజు టైటిల్ డీడ్ నెంబరు 4245/1980 అమలాపురం సబ్ రిజిష్టర్ ఆఫీస్ మరియు టైటిల్ డీడ్ పడిపోయినవి. ఒరిజినల్ దస్తావేజు టైటిల్‌డీడ్ దొరికినవారు ఈక్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

ఇట్లు: సుందరనీడి ఈశ్వరరావు
S/o. వెంకట సత్యనారాయణమూర్తి
డోర్ నెం. 1-18, కూనవరం గ్రామం
ఉప్పలగుప్తం మండలం
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 88977 69889

షేర్ బాండ్స్ బ్యాగ్ పోయినది

ది. 26-02-2024 అల్లూరి శ్రీహరిరాజు, తండ్రి: సుబ్బరాజు, ముమ్మిడివరం నగర పంచాయతీ, పల్లిపాలెం గ్రామ వాసిని. నేను ఆక్వా ఫీడ్స్ (రొయ్యల మేత) వ్యాపారిని. మా ఇంటి వద్ద నుండి అవంతి షేర్ బాండ్స్ జిరాక్స్ తీయు నిమిత్తం బైక్‌పై ముమ్మిడివరం పోలీస్ స్టేషన్‌కు వచ్చి చూసుకొనగ అవంతి షేర్ బాండ్స్ పేపర్ బ్యాగ్ పడిపోయినది. వెంటనే వెతకగా దొరకలేదు. నా అవంతి షేర్ బాండ్ పేపర్స్ బ్యాగ్ ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయగలరని కోరి ప్రార్థిస్తున్నాను. అందజేసిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు: అల్లూరి శ్రీహరిరాజు
తండ్రి: సుబ్బరాజు, డోర్ నెంబర్: 3-168
పల్లిపాలెం, ముమ్మిడివరం నగర పంచాయతి
ముమ్మిడివరం మండలం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 70323 36345

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు, రాజమహేంద్రవరం
ఐ.పి. నెం. 04/2024

బిట్వీన్:
బూర్లు గౌరీశంకర్ -పిటీషనర్
అండ్
1) బంక శ్రీదేవి
2) కుకునూరి మోహన్‌కృష్ణ
3) కరణం సంతోష్
4) జిగటాపు కరుణబాబు
5) బిందాన సత్తిబాబు
6) ఉద్దండి ఆనంద్
7) గళ్ళ వెంకటేశ్వరరావు అలియాస్ శ్రీను
8) జ్యోతుల రమ్యకృష్ణ
9) మిర్తిపాటి బాలరాజు
10) కొల్లి నూకరత్నం
11) ముమ్మిడి శ్రీనివాసరావు
12) సీరం శ్రావణ్‌కుమార్
13) బత్తిన రాజేష్‌కుమార్
14) గుండరపు దుర్గాప్రసాద్
15) బత్తిన దుర్గా వినయ్
16) పేపకాయల శ్రీనివాసరావు
17) వనపర్తి దుర్గాప్రసాద్
18) కోన వీరలక్ష్మి
19) జ్యోతుల ఫణికుమార్
20)మీసాల సావిత్రి -రెస్పాండెంట్స్

పై నెంబరు పిటీషన్‌ను పిటీషనర్ దాఖలు చేసియున్నాడు. సదరు పిటీషనుకు సంబంధించి నోటీసులు ఆర్డరు వేసియున్నారు. సదరు వాయిదా తేదీ. ది. 01-03-2024 అయివున్నది. సదరు వాయిదా రోజు ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయంగా గాని, లేక వకీలు ద్వారా గాని పైన తెలిపిన కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీకు పరోక్షంగా తీర్మానించబడును.

బొంగుమూరి మధుబాబు
పిటీషనరు తరపున న్యాయవాది
ప్రత్తిపాడు, సెల్: 9849138626

మహారాజశ్రీ రాజమహేంద్రవరం 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 448/2022

Between:
కెనరా బ్యాంకు, దేవిచౌక్ బ్రాంచి -వాది
మరియు
1. బోయా పల్లవి, W/o. భాస్కర్, హిందు, వయస్సు 32 సం॥లు, డో.నెం. 89-11-7, గాయత్రి నగర్, హుకుంపేట, రాజమహేంద్రవరం రూరల్.
2. ఎ.వి.వి.సత్యనారాయణ, S/o. వీరాస్వామి, హిందు, వయస్సు 68 సం॥లు, డో.నెం. 79-6-3, శిరిడిసాయి వీధి, శ్యామలానగర్, రాజమహేంద్రవరం. -ప్రతివాదులు

ప్రకటన

పై నంబరు గల దావా నందు ప్రతివాదులకు శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ ఉద్దేశ్యపూర్వకముగా తిరస్కరించినారు. కావున పేపరు ప్రకటన ఆర్డరు వేసినారు. ప్రతివాదులు పై కోర్టు వారి ఎదుట ది. 05-03-2024 సం॥ తేదీని ఉదయం గం॥ 10.30 ని॥లకు స్వయముగా గాని, ఎవరైనా ప్లీడరు గారి ద్వారా గాని హాజరై సమాధానము తెలుపుకోవలెను. లేని యెడల వారి పరోక్షమున తీర్మానించబడును.

P.V.S.K.SOBHANADRI SASTRY
Advocate, Rajahmundry
Cell: 9848067669

In the Court of the Hon'ble Principal District Judge (MACT) at Rajamahendravaram, E.G.District
M.V.O.P. No. 251/2023

Between:
Pedapati Manga and 3 others ...Petitioners
AND
Lolla Suresh and 2 Others ...Respondents

R-1: Lolla Suresh, S/o. Dorababu, aged 18 years, Hindu, Male, Driver of the Motorcycle bearing reg. No. AP 39 HS 1450, R/o. D.no. 5-57-2, Mayapatnam, Uppada Village, U.Kothapalli Mandal, East Godavari District.

The 1st respondent menioned above may take notice that the above O.P. filed by the Petitioner claiming compensation under M.V. Act, is posted to 13-03-2024 for service of notice to the said 1st respondent by way of paper publication and hence the 1st respondent may take notice that he has to attend the Court at 10.30 A.M. on 13-03-2024 and if he fails to attend the court on the said day, he will be set-exparte and the case will be proceeded further in his absence.

Rajamahendravaram
Dt.20-02-2024

C.RAMA KRISHNA
Advocate for the petitioner

దావా నోటీసు
మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) అలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
O.S.No.21/2022

Between:
సలాది చిన్న సత్యన్నారాయణ ...వాది
మరియు
చిగిలిపల్లి కళ్యాణి ...ప్రతివాది

చిగిలిపల్లి కళ్యాణి, W/o.పైడినాయుడు, హిందు, వయస్సు 50 సం.రంలు, గృహిణి, డోర్‌నెం.5-9-29, ఆంధ్రాబ్యాంకు వీధి, తర్లాణిపేట, మండపేట టౌన్, మండపేట మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అలమూరు JCJC.

పై దావా నందు ప్రతివాది అయిన మీ నుండి తనకు రావలసిన తనఖా బాకీ మింజు వలె అసలు, వడ్డీ మరియు ఖర్చులతో సహా మీ నుండి ఇప్పించమని పై శ్రీ కోర్టు వారిని కోరుచూ వాది పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో గాని శ్రీ కోర్టు వారు దావా నోటీసులు ఎన్నిమార్లు మీకు పంపించినప్పటికినీ మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాల యాపన చేయుచుండుటచే శ్రీకోర్టు వారు ప్రతివాది అయిన మీకు ఈ ప్రకటన ద్వారా సదరు పై దావా వాయిదా తెలియజేయవలెనని ఆర్డరు వేసియున్నారు. కావున పై దావా నందు ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది.01-03-2024వ తేదీకి పై శ్రీకోర్టు వారి నందు వాయిదా వున్నది. అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. కావున మీరు సదరు వాయిదా రోజు అయిన ది.01-03-2024వ తేదీన ఉదయం 10.30 గం॥ని॥లకు మీరు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని పై శ్రీకోర్టు వారి యెదుట ఎదుట హాజరై మీకు ఏమైన అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల శ్రీకోర్టు వారికి తెలియచేసుకొనవలసినదిగా తెలియజేయడమైనది. లేకున్నచో మీ పరోక్షమున శ్రీకోర్టు వారు తీర్మానించుటకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. (శ్రీకోర్టు వారి ఉత్తర్వులననుసరించి)

అలమూరు
ది.26-02-2024

మేడపాటి రవి షణ్ముఖరెడ్డి
గొలుగూరి బుల్లిరెడ్డి
అడ్వకేట్స్, అనపర్తి

ప్రకటన
మహారాజశ్రీ పశ్చిమగోదావరి జిల్లా, కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
Cr. I.P. No. 2/2021

మధ్య:
కొవ్వూరి శివారెడ్డి, S/o. రామారెడ్డి, హిందువు, వయస్సు 45 సం॥లు, వ్యాపారం, డోర్ నం. 125-23ఇ/1, సాయి టవర్స్ దగ్గర, చక్రధర్ హాస్పిటల్ వెనుక, వి.ఎల్.పురం, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా. -పిటీషనరు
మరియు
1. నిమ్మల ధన బాలాజి, S/o. సుబ్బారావు, హిందువు, వయస్సు 44 సం॥లు, వ్యాపారం, గ్యాస్ కంపెనీ వీధి, కొవ్వూరు, కొవ్వూరు మండలం, పశ్చిమగోదావరి జిల్లా.
2. నిమ్మల శ్రీలక్ష్మి, W/o. ధన బాలాజి, హిందువు, వయస్సు 37 సం॥లు, గ్యాస్ కంపెనీ వీధి, కొవ్వూరు, కొవ్వూరు మండలం, పశ్చిమగోదావరి జిల్లా.
3. కురెళ్ళ చంద్రశేఖర్, S/o. లజపతిరావు, హిందువు, వయస్సు 44 సం॥లు, డోర్ నం. 12-15-5/1, గాయత్రి థియేటర్ దగ్గర, హెడ్ పోస్ట్ ఆఫీసు, కొవ్వూరు, పశ్చిమగోదావరి జిల్లా.
4. పెరవలి శ్రీదేవి, W/o. రంగ ప్రసాద్, హిందువు, వయస్సు తెలియదు, గృహిణి, డోర్ నం. 2-116, వినాయక గుడి వీధి, వేములూరు, పశ్చిమగోదావరి జిల్లా. -రెస్పాండెంట్లు

పై గ్రంథములో పిటీషనరు, 1 మరియు 2వ రెస్పాండెంట్లకు ఎన్నిమార్లు కోర్టు వారి ద్వారా నోటీసులు పంపిననూ, 1 మరియు 2వ రెస్పాండెంట్లు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోనందున, శ్రీ కోర్టు వారు ఈ పత్రిక ప్రకటన ద్వారా 1 మరియు 2వ రెస్పాండెంట్లకు తెలియజేయునది ఏమనగా, ది. 13-03-2024న శ్రీ కోర్టు వారు ఎదుట ఉదయం 10.30 నిమిషాలకు 1 మరియు 2వ రెస్పాండెంట్లు వ్యక్తిగతంగా గాని, ప్లీడరు సమక్షంలో గాని హాజరయ్యి ఏమైనా ఆక్షేపణలు గాని, వాదనలు గాని తెలుపుకోవలెను. లేనిచో శ్రీ కోర్టు వారు 1 మరియు 2వ రెస్పాండెంట్ల పరోక్షంలో పిటీషను తీర్మానించెదరని తెలియజేయడమైనది.

జి.మోహన వంశీ
రాజమండ్రి న్యాయవాది, రాజమండ్రి
ది.22-02-24 సెల్: 9441485759

In the Court of the VIth Addl. District Judge, Kakinada
G.O.P. No. 7/2024

(In the matter of the Minor Daughter by name Vedurupaka Tejaswini, Now aged 15 years, being minor to sale of the property by her mother & natural guardian Vedurupaka Dhana Lakshmi)

Between:
Vedurupaka Tejaswini, D/o. late Teja @ Tataji, Hindu, aged 15 years, being minor, Rep. by her mother and Natural guardian Vedurupaka Dhana Lakshmi. ...Petitioner
AND
1. Vedurupaka Rathnam
2. Nellipudi Krupavathi
3. Vedurupaka Vijayalakshmi
4. Vedurupaka Rama Tulasi
5. Vidiluri Durga Surya Rathnanjali
6. Vedurupaka Dhanalakshmi ...Respondents

జనరల్ నోటీసు

పై నెంబరు కేసులో పై మైనరు పిటీషనరు అయిన Vedurupaka Tejaswini గారి తండ్రి అయిన V.Teja @ Tataji మరణించినందున షెడ్యూలు ఆస్తిలో అయిన వాటా రాబడిన భాగములో మైనరు యొక్క చదువుల నిమిత్తం క్రింది షెడ్యూలు దాఖలు ఆస్తిని అమ్ముటకు తల్లిగారు అయిన వెదురుపాక ధనలక్ష్మి గారికి పర్మిషన్ ఇప్పించమని పై కోర్టులో GOP No. 7/2024 పిటీషన్‌ను దాఖలు చేయగా ఆక్షేపణలు నిమిత్తం తేది. 20-3-2024న వాయిదా వేసి వున్నారు. కావున ఎవరికైనా ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల ఆరోజు ఉదయం 10.30 గంటలకు కోర్టుకు హాజరై తెలుపుకోవలెను. లేనియెడల కేసు పరోక్షమున తీర్మానించబడును.

SCHEDULE

Former East Godavari District, currently Kakinada District, Kakinada Taluk, Samalkota Sub-Registry, Samalkota Municipality, Bhimavaram Suburb, Veerraghavapuram Village, Sy.No.2 having removed the dilapidated thatched house having Old Door No. 10-4-11, later on constructed Bungalow tailed house, having Assessment No. 1066004384, New Door No. 10-4-10 an extent of 170 sq.yards or 142.13 sq.mts site including a tailed house, bounded by and having measurments as follows.

EAST: 48 ft. or 14.63 mts., joint way between this house and house belonging to Doolla Tatabbai. WEST: 48 ft. or 14.63 mts site belonging to Kottu Chinnayamma. NORTH: 32 ft. or 9.758 mts Raja Veedhi. SOUTH: 32 ft. or 9.758 mts site belonging to Yalla Tatabbai.

(By Court Order)
UPPALA PRAVEEN
Advocate, Rangampeta
Kakinada, Cell: 9908827980